# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 09, జూన్ 2025 | 16 పేజీలు




## నికార్సయిన కాంగ్రెస్ కార్యకర్తకు..
# గుర్తింపు

2లో..

- లక్ష్మణ్ కుమార్ కు వరించిన మంత్రి పదవి
- రాజ్ భవన్ లో ప్రమాణస్వీకారం చేసిన"అడ్లూరి"..
- 14 వ ఏటనే కళాశాలలో ఎన్ ఎస్ యు ప్రెసిడెంట్
- 43 సంవత్సరాలు ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ పార్టీకి సేవలు
- గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం
- సంతోషం వ్యక్తం చేస్తున్న ఎన్ఎస్ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు
- జగిత్యాల జిల్లాలో సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

తన 14వ సంవత్స రాల వయస్సులోనే కాలేజీలో ఎన్ఎస్యు ఐ ప్రెసిడెంట్గా ప్రస్థానం ప్రారంభించి 43 సంవత్సరాలు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఎన్ఎస్ యు ఐ,కాంగ్రెస్ పార్టీకి సేవలందించగా కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వడంతో ఎన్ఎస్ యు ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అల్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 1968 సంవత్సరం ఏప్రిల్ 1న జన్మించగా, ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు పెద్దపల్లిలో విద్యను అభ్యసించాడు. అనం తరం పెద్ద పెల్లి కళాశాలలో





## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

16వ పేజీలో...

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్








## మంత్రి అడ్లూరికి దొంత రమేష్ శుభాకాంక్షలు

హుజురాబాద్/జమ్మికుంట ఆర్సీ, ప్రభాతవార్త

ఆదివారం రాజ్ భవన్ లో క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ మాజీ సంధానకర్త, కరీంనగర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు దొంత రమేష్ మంత్రి లక్ష్మణ్ కుమార్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




## నిక్కర్సైన కాంగ్రెస్ కార్యకర్త గుర్తింపు..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఐటిఐ చేసిన అనంతరం గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతుండగా 1982,19 85 వరకు ఎన్ఎస్ యు ఐ ప్రెసిడెంట్ గా పనిచేశాడు. అనంతరం ఎన్ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 1986 నుండి 1994 వరకు పనిచేస్తూ ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశాడు .అనంతరం 1994 నుండి 96 వరకు కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ,1996 నుండి 2001 వరకు ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఆ సమయంలో విద్యార్థులను యువతను యూత్ కాంగ్రెస్ వైపు మళ్ళించడానికి సాయ శక్తుల కృషి చేశాడు. అలాగే 2006లో ధర్మారం జెడ్పీటీసీ గా, 2010 నుండి20 12 వరకు లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్ గా, 2013 నుండి 2014 వరకుఉమ్మడి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు. 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, 2019 నుండి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేస్తున్నాడు. 2009 నూతనంగా ఆవిర్భవించిన ధర్మపురి రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. 2014 స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ను ఓటమి అంచుల వరకు తీసుకువెళ్లి విజయం సాధించినా, నాటి అధికార ప్రభుత్వ ఒత్తిడికి అధికార యంత్రాంగం సాంకేతిక తదితర కారణాలు చూపెడితే లక్ష్మణ్ కుమార్ ను 441 ఓట్లతో ఓడినట్టు ప్రకటించారు. తమ ఓటమిని సవాల్ చేస్తూ లక్ష్మణ్ కుమార్ హైకోర్టు నాశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో ఈవీఎం లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరవడానికి ఆదేశించే. నాటి ప్రభుత్వ యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ తాళం " కీ" లేవు అనడంతో హైకోర్టు ఆదేశాలతో స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు అందులో ఉండాల్సిన డాక్యుమెంట్స్ లేకపోవడంతో. అప్పటి కలెక్టర్ ఈ అంశాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించింది. కేంద్ర ఎన్నికల సంఘ ప్రతినిధి ఈ సంఘటనపై విచారణ జరిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి, కొప్పుల ఈశ్వర్ పై 22 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో లక్ష్మణ్ కుమార్ విజయం సాధించారు. సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటూ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఎదిగి ఆదివారం రాష్ట్ర గవర్నర్ చే ప్రమాణ స్వీకారం చేయడం చూస్తుంటే ధర్మపురి నియోజకవర్గం, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సోమవారం క్యాబినెట్ విస్తరణ జరిపిన నేపథ్యంలో రాష్ట్రం మంత్రివర్గంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, సీనియర్ కాంగ్రెస్ నేత, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి వరించింది. ఆదివారం మధ్యాహ్నం రాజ్ భవన్ లో గవర్నర్ చే మంత్రిగా లక్ష్మణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనే నేను... అంటూ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేశారు..లక్ష్మణ్ కుమార్ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా కొనసాగుతుండగా అనూహ్యంగా రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించడం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఓ సామాన్య కార్యకర్తగా తన 14వ సంవత్సరం నుండి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా తన ప్రస్థానం ప్రారంభించి 43 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ఎన్ ఎస్ యూ ఐ కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజా నాయకుడిగా ఎంతో శ్రమించిన కార్యకర్తకు మంత్రి పదవి దక్కడం పట్ల ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గుండెపోటుతో ప్రముఖ వైద్యులు నక్క నారాయణ హఠాన్మరణం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవీన ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ వైద్యులు నక్క నారాయణ (58) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జగిత్యాలలో ఫిజిషియన్ గావైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నారాయణ హఠాన్మరణంస్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఆకస్మిక మరణంపట్ల పలువురు డాక్టర్లు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపంవెలిబుచ్చారు. వైద్యులు నక్క నారాయణది గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామం గతంలో డాక్టర్ నారాయణ జిల్లాలోని గొల్లపెల్లిమండలం జడ్పిటిసి గా కూడా పని చేశారు. జగిత్యాపట్టణంలోని సీనియర్ వైద్యుల్లో డాక్టర్ నారాయణ ఒకరు. ఆయసాధారణ కుటుంబం నుండి వైద్యునిగా ఎదిగారు. ఆయమరణం పట్ల సన్నిహితులు, మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగానారాయణకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

## మేడిగడ్డలో గల్లంతైన ఆరుగురు బాలుర మృతదేహాలు లభ్యం

**-6గంటల సుదీర్ఘ గాలింపు**

**చర్యలతోనే మృతదేహాల వెలికితీత**

**-సహాయక చర్యలను**

**పరిశీలించిన సబ్ కలెక్టర్, డిఎస్పీ, పోలీసు అధికారులు**

***ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో***



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం ఆరుగురు బాలురు గల్లంతైన విషయం విధితమే. కాగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్‌డిఆర్ఎఫ్ తెలంగాణ 5వ బెటాలియన్ చల్వాయి, ఎన్‌డిఆర్ఎఫ్, సింగరేణి రిస్క్యూ వారి నేతృత్వంలో 36మందితో ఆదివారం ఉదయం నుండే గాలింపు చర్యలు చేపట్టిన్ల తెలిపారు. మొదటి బాడీ ఉదయం 7గంటలకు లభ్యం అయినట్లు అదేవిధంగా చివరి బాడీ మధ్యాహ్నం 12:55కి రికవరీ చేసినట్లు తెలిపారు. అంబట్‌పల్లికి చెందిన తొగరి రక్షిత్(13), స్థంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన పసుల రాహుల్(19), అంబట్‌పల్లికి చెందిన కర్ణాల సాగర్(17), పట్టి మధుసూదన్(20), కొర్లకుంటకు చెందిన బెల్లంకొండ రాంచరణ్ అలియాస్ పండు(18), అంబట్‌పల్లికి చెందిన పట్టి శివ మనోజ్(16)ల మృతదేహాలు లభ్యం కాగా గుర్తించి వెలికి తీసినట్లు తెలిపారు. సుమారు ఆరు గంటల పాటు సుదీర్ఘ గాలింపు చర్యలు చేపడితేనే ఆరుగురు బాలుర మృతదేహాలను వెలికితీసినట్లు వారు వెల్లడించారు. కాగా గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్, కాటారం సిఐలు రాంచందర్ రావు, నాగార్జునరావుతో పాటు స్థానిక ఎస్సై కె.పవన్‌కుమార్ మరియు ఇతర అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు చేశారు. తద్వారా 36మంది సహాయక చర్యల్లో గాలింపులో భాగంగా గల్లంతైన ఆరుగురు బాలుర మృతదేహాలను వెలికితీసి అప్పగించారు. లభ్యమైన మృతదేహాల వద్ద బాధిత బాలుర కుటుంబీకులు, బంధువులు బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు సైతం కన్నీరుమున్నీరున విలపించారు. బాలుర మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

***నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త***

పట్టణంలోని 22వ డివిజనల్లో ఇందిరమ్మ ఇంటికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమిపూజ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నిలువ నీడనిచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న మద్దెల రామవెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేముల సారంగంగౌడ్, దండెం రతన్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ఉత్తమ్‌కుమార్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు కమిటీ సభ్యులు తొగరు దేవేందర్, జీజుల కార్తిక్, ఎండి. వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంపై పార్లమెంట్ సమావేశం నిర్వహించాలి

**-మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య**

***నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త***



భారత్ పాక్‌లకు వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని చెప్పి కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ప్రకటనలపై ప్రధాని మోడి వివరణ ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్‌లో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మూడవ రోజు సిహెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ జరగడంపై దేశ ప్రజలు అవమానంగా భావిస్తున్నారన్నారు. ట్రంప్ వాఖ్యలను ప్రధాని మోడి ఖండించకపోవడం సందేఆలకు తావిస్తోందని తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి విషయంలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో మద్దతు నిచ్చాయని గుర్తు చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిపై కేంద్రం విదేశాల్లో ప్రచారం చేస్తున్నదని పార్లమెంట్‌కు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. ఈ సంఘటనపై ప్రధాని పార్లమెంట్ సమావేశం నిర్వహించి ఎంపీల అభిప్రాయాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, ఆరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, ఎండి బషీర్, బిళ్ల సాంబయ్య, వి.దుర్గయ్య, యార ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెలకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

***నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త***

మెలకువలను పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. ఆదివారం మండలంలోని ముద్దుంపురం గుర్రాలగండి రాజపల్లి, మహేశ్వరం, నాగుర్లపల్లి, రాజుపల్లి, లైన్‌తండా గ్రామంలో వికాసిత్ కృషి సంకల్ప యాత్ర, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ముద్దుంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పాకాల చెరువు నీళ్లను త్వరగా విడుదల చేయుటకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసిందని, రైతులు వరి విత్తన సొంతంగా సిద్ధం చేసుకోవాలని, ఎఫ్‌పీవోస్, ఐకేపీ రైతు సమూహాలు రైతుల అవసరాల దృష్టిలో పెట్టుకొని వ్యాపారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సౌమ్య, నిర్మల, రాజు, అరుణ, జ్యోతి, సంజనరెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, ఫ్యాక్స్ చైర్మన్ నర్సంపేట బొబ్బల రమణరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, శ్యామ్, వినయ్, అబిద్‌హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

▸ పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అన్నారు. పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు కోరారు. అనంతరం స్టిచింగ్ ఏజెన్సీ నుండి వచ్చిన యూనిఫారంలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించే కార్య క్రమాన్ని ప్రారంభించారు.పెద్దపెల్లి అర్బన్ ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా పాఠశాల ప్రారంభ రోజున జాతీయ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ పాఠశాల ప్రారంభం రోజే అందించడం జరుగుతుందని ఎంఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థిని, విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, సురేష్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికంగా భక్తుల సందడి నెలకొంది స్వామివారిని దర్శించుకోవటానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చింతలకోటి రమేష్ అనే గీత కార్మికుడు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రమేష్ రోజు వారీగా ఆదివారం సాయం త్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవ శాత్తు తాడిచెట్టుపై నుండి పడ డంతో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థాని కులు ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి

●సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పాఠకుల మహేష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ పాషా, పాఠకుల కృష్ణ,ఓల్లాజీ శ్రీనివాస్, పాఠకుల సతీష్,చింతమల్ల బాబు, రామస్వామి, చంద్రమోహన్,రాజేశం,లచ్చయ్య,నవీన్,అంజి, సునీల్,మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి రజిత (30) ఆత్మహత్యకు యత్నించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. బొడ్డుపల్లి రజిత రవి కుమార్‌లకు గత 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారు ఇరువురు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తు జీవిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఈ నెల 6న కుటుంబ విషయంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో ఆమె క్షణికవేశంలో ఈ నెల 7న ఉదయం తన ఇంటిలో గడ్డి మందు తాగగా, అది గమనించిన మృతురాలి భర్త ఇతరుల సహాయంతో మొదటగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, మృతురాలు అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తండ్రి కొత్తకొండ పోశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు తెలిపారు.

## వివేక్,అడ్లూరి నియామకంపై హర్షం

ఓదెల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేసిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ల నాయ కత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఉద్యమ నేత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ , హరీష్ , శ్రీధర్ , సురేష్ , లక్మయ్యా , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## నేరాలు-దారుణాలు

### కొండగట్టులో

## కలకలం రేపిన యువకుడి మర్డర్

■పాతిపెట్టిన శవాన్ని వెలికి తీసిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త:





మల్యాల మండలం ముత్యం పేట గ్రామానికి చెందిన ఉప్పు రమణ రెడ్డి (30) అనే యువకుడు హత్యకు గురై, మృత దేహాన్ని పాతిపెట్టిన సంఘ టన వెలుగులోకి రావడం కలకలం రేపింది, ఈ మేరకు మృతుడి సోదరుడు నిరంజన్ రెడ్డి పోలీసులకు సమాచారం అందిం చడంతో మర్డర్ పై ఆదివారం పోలీస్ లు రంగంలోకి దిగారు, మల్యాల సిఐ నీలం రవి ఆధ్వర్యంలో పోలీసులు కొండగట్టు దేవస్థానం మెట్ల దారి సమీపంలో కందకంలో పాతిపెట్టిన రమణారెడ్డి మృతదేహాన్ని వెలికి తీశారు, , తహసిల్దార్ సమక్షంలో విచారణ పోస్టుమార్టం నిర్వహిం చారు, ఈనెల 2న అర్ధరాత్రి ఓ వేడుకలో కొందరు వ్యక్తులతో రమణారెడ్డికి మధ్య ఘర్షణ జరిగిందని, ఈ దాడిలో రమణారెడ్డి తలపై బండరాయి తో బాది దారు ణంగా హత మార్చినట్లు, శవాన్ని కొండగట్టు ప్రాంతంలోనే పాతిపెట్టినట్లు ప్రచారం జరిగింది, కాగా ఈ సంఘటనపై శనివారం రాత్రి పోలీసులు విచారణ ప్రారంభించి ఈ కేసులో అనుమానితులను కొంద రిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిసింది, పోలీసులు ఆదివారం ఉదయం తగిన ఆధారాలతో సంఘటన స్థలానికి వెళ్లి పాతిపెట్టిన శవాన్ని వెలికి తీశారు, ఈ సందర్భంగా సిఐ నీలం రవి మాట్లాడుతూ, హత్య ఘటనపై కేసు నమోదు చేసినట్లు పూర్తి విచారణ జరిపిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు, ఇదిలా ఉండగా హత్య కాబడిన రమణారెడ్డి పై రెండు తెలుగు రాష్ట్రాలలో 27 కు పైగా పలు దొంగతనాలు కేసులు నమోదు కాగా, అంతర్రాష్ట్ర దొంగగా కూడా షీట్ ఓపెన్ చేశారు, హత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా మద్దెల శ్రీనివాస్ నియామకం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు మద్దెల శ్రీనివాసును కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా నియమితులైనారు ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ నా పై ఇంత నమ్మకంతో నాకు కేటీఆర్ సేన ఓదెల మండలం అధ్యక్షులుగా నియమించి నాకు ఈ అవకాశాన్ని కల్పించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యడ గోని శ్రీకాంత్ గౌడ్‌కు, అలాగే రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికపుడు నిలదీస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింప చేస్తామని పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తుందని అన్నారు.

# పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**మేడిపల్లి, ప్రభాతవార్త :** పేదవారి స్వంత ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మేడిపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని కట్లకుంట గ్రామంలో ఇటీవల మంజూరి అయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ముందుగా ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలోని 67 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల 77 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని



సహాయం పొందాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగు!!ల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని విప్ తెలిపారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 400 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తే ప్రజా ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు లబ్దిదారులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*



కోరుట్ల మండలంలోని జోగిన్ పల్లి లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జోగన్పల్లి శాఖ హిందూ సామ్రాజ్య దినోత్సవం ఆదివారం నిర్వహించారు. కోరుట్ల నగర శారీరక ప్రముఖ ప్రధాన వక్త చిట్యాల శివకుమార్, న్యాయవాది శివాజీ కథ వివరించి, ప్రతి జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దుంపల రాజనసయ్య హిందూ సామ్రాజ్య దినోత్సవం పట్ల వారిని స్మరించడం చాలా అవసరం వారి ఆదర్శాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యవాహ ఏలేటి స్వామి రెడ్డి, జయంత్, హర్షవర్ధన్, అనిల్, రవీందర్, ఆనంద్, రాకేష్, స్వయం సేవకులు కోరుట్ల నగర సహ కార్యవాహ అంజయ్య, నగర శారీరక సహ ప్రముఖ అనిల్, నగర సహ సేవా ప్రముఖ ప్రశాంత్, కోరుట్ల మండల సామాజిక సమరసత అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ


*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*



కోరుట్ల మండలంలోని పైడిమడుగు జోగిన్ పల్లి, చిన్న మెట్పల్లి, కోరుట్ల అనుబంధ గ్రామమైన ఏకిన్ పూర్ గ్రామాలలో ఇందిరమ్మ లబ్దిదారులు గృహ నిర్మాణ ప్రారంభ భూమి పూజ ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ భూమి పూజలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లబ్దిదారుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, అసిరెడ్డి రాజేషం, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్, గంగాధర్, హరీష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ

*మేడిపల్లి, ప్రభాతవార్త :*



మేడిపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు తండ్రి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు

## ఘనంగా ఆంజనేయులు జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 8, ప్రభాతవార్త*

స్థానిక కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, వరకంత నర్సి రెడ్డి, రుద్రవరం లింగస్వామి, బోబ్బల రాంరెడ్డి, దూడల అశోక్ గౌడ్, రెముడాల మధు యాదవ్, దామనూరు ఈశ్వర్, జిట్ట మల్లేష్, దేవాలయ



అర్చకుడు గోవింద్ శర్మ, దుర్గా శర్మ తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

*చిట్యాల, జూన్ 8, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకుడు జయ్యారపు రామకృష్ణ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాధవన్ శ్రీనివాస్ గౌడ్, నలగొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండార్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి లు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, పోతపాక సాంబయ్య, మాస శ్రీనివాస్, పాపని వాసుదేవ్, భానుక ఉదయ్, దామరోజు నాగరాజు, కన్నెబోయిన మురళి, నల్ల మల్లారెడ్డి, పాలకూరి వెంకన్న తదితరులు ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 8*

మండలంలోని మాధవ యడవెల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నార్కట్పల్లి మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.మండల ప్రజలందరూ అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఆయన వెంట ముద్రబోయిన మల్లేష్, మట్టపల్లి నాగరాజు,ముక్కెర మహేష్, మిర్యాల వెంకన్న ,మత్స్యగిరి, లింగాల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణ పట్ల సంబురాలు

*కోరుట్ల, ప్రభాతవార్త :*



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ ఆధ్వర్యంలో కొత్తగా మంత్రివర్గంలో చోటు దక్కించుకొని ప్రమాణం స్వీకారం ప్రమాణ స్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. నూతన మంత్రులుగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి లకు శుభాకాంక్షలు తెలుపుతూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు శనిగరాపు రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర శంకర్, చిట్యాల లచ్చయ్య, చిట్యాల కిరణ్, కట్ట మహేందర్, చిట్యాల హరీష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మృగశిర కార్తె చేపల మార్కెట్లలో రద్దీ

*డిండి, జూన్ 8, ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం మృగశిర కార్తె పర్వదినం మత్స్య ప్రియుల కోసం ఓ పండుగ వలె ఉంటుంది. ఈసారి కూడా మృగశిర కార్తె సందర్భంగా డిండి పట్టణ కేంద్రంలో చేపల మార్కెట్లు వినియోగదారులతో కిటకిటలాడాయి. నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో మార్కెట్ల వద్ద రద్దీ పెరిగింది. వివిధ రకాల చేపలు, రొయ్యలు విరివిగా లభించాయి



## కళాశాలల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

- లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర ఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి అధ్యాపకులందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్రఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి అన్నారు.మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ఆదివారం ఆయన జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తినేని శ్రీనివాస్ లతో కలిపి ఆయన సందర్శించారు.అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల లోని బడుగు బలహీన విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వం నూతన జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నదని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు నేడు అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.

**రెండవ ఇంక్రిమెంట్ వెంటనే మంజూరు చేయాలి**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తున్న క్రమబద్ధీకరించబడ్డ జూనియర్ లెక్చరర్స్ కి సహజ న్యాయం సూత్రాలకు అనుగుణంగా నిబంధనల ప్రకారం కచ్చితంగా రావాల్సిన రెండవఇంక్రిమెంటును అందరూ రాక్షసనందాన్ని పొందాలని అడ్డుకోవడం చాలా విదంగా ఉందన్నారు. ప్రభుత్వము రెండవ ఇంక్రిమెంట్ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని సామరస్య పూర్వక వాతావరణాన్ని దెబ్బ తీయొద్దని ఆయన కోరారు. కలిసికట్టుగా పనిచేస్తే కళాశాలల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు

## జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సమావేశము

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. నూతనంగా జిల్లాలు ఏర్పడిన తర్వాత జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగినది. షటిల్ బ్యాడ్మింటన్ తెలంగాణ చాంపియన్షిప్ 2025 ను పురస్కరించుకొని స్టేట్ చాంపియన్షిప్ కొరకు క్రీడాకారులను ఎంపిక చేయడం కొరకు జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 ను ఈనెల 14, 15 తేదీలందు జగిత్యాల క్లబ్ జగిత్యాల నందు నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పోటీలందు విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ నందు పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది. జగిత్యాల జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ అయినందున విద్యార్థులు క్రీడాకారులు ఈ అవకాశం వినియోగించుకోవలసిందిగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు తెలిపారు. ఈ సమావేశం నందు జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ డి రామకృష్ణారావు, జనరల్ సెక్రెటరీ పి రామ్మోహన్రావు, ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జి వెంకటరమణ, కోశాధికారి సిహెచ్ మహేందర్ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ఏ విజయ్ కుమార్, వి కిషోర్ కుమార్, డి మహేష్, ఎస్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## నిరుపేద యువతి చదువుకు అండగా నిలుస్తున్న యువ చైతన్య యూత్

బీర్పూర్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన యువ చైతన్య యూత్ సభ్యులు నిరుపేద యువతి పై చదువులకు అండగా నిలబడి ఆర్థిక సహాయం అందించారు. బీర్పూర్ గ్రామానికి చెందిన గుండ నందిని తల్లిదండ్రులు (గుండా తిరుపతి(వేణు)మయూరి) తన చిన్నతనంలోనే చనిపోయారు. ప్రస్తుతం వాళ్ళ నానమ్మ నందిని బాగోగులు చూసుకుంటూన్నారు.తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ అక్కడ దీక్షతో 2024 పదోతరగతి ఫలితాల్లో బీర్పూర్ పాఠశాల టాపర్గా నిలిచి ఉత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకుంది. త్రిబుల్ ఐటీ లో సైతం కష్టపడి సీటు తెచ్చుకుని చదువుని కొనసాగిస్తున్నది. కానీ నిరుపేద కుటుంబం కావడం వల్ల ప్రస్తుతం నానమ్మ ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది.ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న నందినీ పరిస్థితి తెలుసుకున్న గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ సభ్యులు అంతా కలిసి ఐక్యంగా 5000 రూపాయలు సేకరించి నందిని పై చదువుల నిమిత్తం కుటుంబానికి అండగా ఉండటానికి ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా యువచైతన్య యూత్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద యువతికి ఉన్నత చదువుల నిమిత్తం అండగా నిలబడటం దేవుడు తమకు కల్పించిన అదృష్టమని నందిని వాళ్ళ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తమకు తోచిన సహాయం అందజేశామని తెలిపారు.గ్రామానికి చెందిన చదువుల తల్లికి ఉన్నత చదువులు చదవడానికి కుటుంబనికి ఆర్థికంగా అండగా నిలబడటానికి యూత్ సభ్యులుగా మేము మాత్రమే కాకుండా ఇంకెవరైనా నందిని వారి కుటుంబానికి సహాయపడగలరని నందిని వారికి కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించడానికి ముందుకు వచ్చేవారు ఇంకెవరైనా వారి మేనత్త కాంటాక్ట్ నెంబర్ గుండ శ్రీలత 9963039439 నెంబర్ లో సంప్రదించి ఫోన్ పే గూగుల్ పే ద్వారా సహాయం అందించి చదువుల తల్లికి అండగా నిలబడి భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలబడే లాగా ప్రోత్సాహం అందించాలని యూత్ సభ్యులు కోరుతున్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభ వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, హరి ఆశోక్ కుమార్ ,పి.హన్మంత రెడ్డి లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై మాట్లాడుతూ కార్యాలయాల్లో,కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యం గా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు రూ.50 వేల జరిమానా తో పాటు పదోన్నతులు నిలిపి వేయడం,సస్పెన్షన్,కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు.బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు. సఖి కేంద్రం ను వినియోగించు కోవాలన్నారు.ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ,బక్కశెట్టి లక్ష్మీ, బైరి రాధ,విజయ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మృగశిర ఆయుర్వేద ఔషధం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము జగిత్యాల చింత కుంట చెరువు దగ్గర, గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సంధర్భంగా ప్రతి సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధం ఎప్పటిలాగే ఈ సంవత్సరము ఆదివారం నిన్న ఉచితంగా వితరణ చేయడం జరిగినది. ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్థమా, ఇసినోఫైలియా మొదలైన అలర్జీ సంభదించిన వ్యాదులను నయం చేస్తూ మరియు రోగ నిరోధంగా ఉపయోగం కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వహకులు తేలియజేసారు., దాదాపు 1000 మంది వరకు ఈ ఔషదాని వినియెగించుకున్నారని ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, , ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, అధ్యక్షులు పాల్తేపు శంకర్, సహాయ కార్యదర్శి ధనుంజయ, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్, ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకట్రాజం, ధర్మ కర్త భారతాల రాజసాగర్, వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, లత, తవు ట్టు రామచంద్రం, పెద్ది శ్రీనివాస్, తేలియజేసారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎస్కెఎన్ఆర్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు జగిత్యాల పట్టణంలోని శ్రీ కాసుగంటి నారాయణరావు డిగ్రీ కళాశాలలో 1997- 2000 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన బీకాం విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను కళాశాల సిబ్బందిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అలాగే 25 సంవత్సరాల క్రితం విద్యార్థులుగా కళాశాలలో ఆటపాటలతో నెమరు వేసుకున్నారు.అంతకుముందు అప్పుడు విద్యను అందించిన అధ్యాపకులను, సిబ్బందికి చిరుసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాయికల్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మోర హనుమండ్లు, అధ్యాపకులు చెన్నమనేని రాజేశ్వరరావు, చెన్న గణేష్,లక్ష్మణ్, నరేందర్, డాక్టర్ అర్వపల్లి రాజేశ్వర్ అవారి శంకరయ్య లతో పాటు ఉద్యోగ వ్యాపార విద్య వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అప్పటి విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## మంత్రుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంద భీంరెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



హైదరాబాద్ రాజ్ భవన్ లో ఆదివారం జరిగిన ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో. తెలంగాణ ప్రభుత్వ స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మందభీంరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా నుంచి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి వర్గంలో చోటు దక్కడంపై భీంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నూతన మంత్రులు లక్ష్మణ్ కుమార్, జి. వివేక్ వెంకట స్వామి, వాకిటి శ్రీహరి ముదిరాజ్ లను కలిసి భీంరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## సెలవు రోజులోను బడిబాట కార్యక్రమం

బీర్పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామములో ని ప్రభుత్వ పాఠశాలలో సెలవు రోజులోను అకుంఠిత దీక్షతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్వాయి జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆదివారం ఐన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా చుట్టుప్రక్కల గ్రామాలలో తాళ్ల ధర్మారం చిత్రవేని గూడెం గ్రామాలలో సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విలువను గురించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువు కోవడం వలన కలిగే లాభాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాల గురించి ప్రభుత్వపాఠశాలలో విద్యాబోధన అందించే ఉపాధ్యాయులు అర్హత బోధించే విధానం గురించి కంప్యూటర్విద్య గురించి తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు.అడ్మిషన్స్ నమోదు చేపించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# సరస్వతి దేవి విగ్రహా ఆవిష్కరణ

## -- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



2004 - 2005 వ సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో సుమారు 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని, ఐక్యమత్యంతో అందరూ కలిసి సొంత డబ్బులతో " సరస్వతి దేవి విగ్రహావిష్కరణ " పాఠశాల ఆవరణలో విద్య నేర్పిన గురువులతో విగ్రహ ఆవిష్కరణ గావించారు. ఆ తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకొని, ఒక్కరినొకరు ఆలింగనం చేసుకొని ఆత్మీయత పంచుకొని ఆనందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారో తెలియదు , ఊరుకోకరు ఎక్కడెక్కడో ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రీత్యా, బాధ్యతలతో సతమతమయ్యే మిత్రులంతా 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు, పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధునయ్య, జగన్ మోహన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మంగళపల్లి సంపత్, విజయలక్ష్మి, అకినపల్లి శ్రీనివాస్, పద్మావతి, బుర్ర రమేష్, రావుల రాజేశం, లక్ష్మినారాయణ, పూర్వ విద్యార్థులు మోటపోతుల తిరుపతి, అనగోని రాజు, గొల్లపల్లి శ్రీకాంత్, కురుమిళ్ల రాజు, డాక్టర్ కనుకుల రాజు, బీనవేన కుమార్, మర్రి తిరుపతి, మర్రి కిరణ్, బత్తిని మల్లేష్, బొమ్మిడి కిషన్, ఎర్రం రాము, కోడం రాజేశ్వరరావు, సింగిరెడ్డి సుమలత, నాగపురి మమత, తౌటు సతీష్, అనగోని సురేష్, నాగపురి సమ్మయ్య, ఎజ్జు సతీష్, భోగం రమేష్, భోగం సాయిరాం, బొమ్మడి రాజేందర్, దిడ్డి ప్రియాంక, దాసరి స్వప్న, రేణికుంట్ల మానస, వనమాల, సిరికొండ ప్రశాంతి, రజిత, ఆలేటి మానస, కొడారి అశోక్, వసంత, బైరెడ్డి సుమలత, ఎడ్ల మమత, సౌజన్య, జీవిత, జ్యోతి, మర్రి రజిత, సంధ్య, శారద, కలాల స్వప్న, వట్టేపల్లి ఝాన్సీ, విజయ, రౌతు కళ్యాణి, కోడారి కవిత, సరిత, సంధ్య, గోనే స్వప్న, పొన్నాల మమత, వంగ దేవేంద్ర, కల్లిపెల్లి సునీత, ఏజ్జు రజిత, గుండారపు మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ ఆలయ పున నిర్మాణంలో భాగంగా గత వారం క్రితం విగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరూ పోచమ్మ తల్లికి బోనాలు తీసేందుకు ఏకమై ఆదివారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఊరు ఊరంతా బోనాలు తీయడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిలు పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా మహిళలు ఉపవాసంతో నెత్తిన బోనం ఎత్తుకొని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య శివసత్తుల పూనకాల మధ్య డప్పు చప్పుళ్ళ మధ్య పోచమ్మ ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. పిల్ల పాపలు చల్లగా ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాంబ లక్ష్మిరాజ్యం, నాగుల వంశీ గౌడ్, అనుముల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం చేపట్టారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగానే స్థానిక రాళ్లకుంట కట్టపై నూతనంగా నిర్మించిన గుడిలో పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా ముదిరాజ్ కులస్తులు, బందుమిత్రులతో తరళివచ్చి పూజల్లో పాల్గొన్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో హోమ పూజ నిర్వహించారు.

## కార్పొరేషన్‌లో రెవెన్యూ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం రెవెన్యూ మేళా నిర్వహించారు. తమ నివాసం వాణిజ్య కేటగిరీలోకి చేర్చినందున పన్ను ఎక్కువగా వస్తుందని కొందరు, ఆస్తి పన్నుకు సంబందించి కొలతలు సవరించి పన్ను తగ్గించాలని , పేర్లలో అక్షర దోషాలు సరి చేయాలని మరికొందరు ఈ మేళాలో దరఖాస్తులు సమర్పించారు. ఈ మేళాలో స్వీకరించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని నగర పాలక సంస్థ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్,రవితేజ, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కౌండిన్య కళ్యాణ మండపమే లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ పరిధిలో కౌండిన్య కళ్యాణ మండపం లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి అడుగులు వేసిందని గౌడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గండి లింగయ్య అన్నారు. ఆదివారం గౌడ సంక్షేమ సంస్థ 3వ ఆర్షిఖ మహాసభ అధ్యక్షుడు గండి లింగయ్యగౌడ్ అధ్యక్షతన పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో వార్షిక నివేదికను అధ్యక్షుడు ప్రవేశపెట్టి సంస్థ స్థితిగతుల పట్ల వివరించారు. నర్సంపేట డివిజన్ పరిధిలో గల గౌడ వెల్ఫేర్ సంస్థ గత మూడు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ పట్ల సభ్యులకు వివరించారు. నమ్మకంతో సమాజ సేవతో ముందుకుపోతున్న గౌడ వెల్ఫేర్ సొసైటీలో ఎలాంటి అపోహలు ఉండవని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గండి నర్సయ్యగౌడ్, కార్యదర్శి ఊడుగుల శ్రీనివాస్‌గౌడ్, ఆర్థిక కార్యదర్శి గండి రాముగౌడ్, రామగిరి సుధాకర్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కారుపోతుల సాంబయ్యగౌడ్, వల్లాల శ్రీహరిగౌడ్, విజయ్‌గౌడ్, ప్రముఖులు వేములసాంబయ్యగౌడ్, పీఈటి శ్రీలతగౌడ్, సభ్యులు గౌడ సంఘం సభ్యులు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సందల్ షరీఫ్

## - భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:





మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచిన బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజా షావలి రహమతుల్లా అలై దర్గాలోని సమాధులకు వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకోని ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకు సంధల్ షరీఫ్ (గ్రంథ లేపణం) ఉత్సవం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు ఆనందోత్సాహాలతో ఉత్సవంలో పాల్గొని సంధల్ షరీఫ్ (గ్రంథ లేపణం) మొల్లాపల్లి, పెద్ద బిజిగిర్ షరీఫ్ నుండి మేళా తాళాల మధ్య దర్గాకు తీసుకొని వచ్చారు. సంధల్ ను దర్గాలోని సమాధులకు అలరింపచేశారు. ముస్లిం మత గురువు మోలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదార్లు దర్గాలోని సమాధులకు సమర్పించారు. భక్తులు క్యూలో నిలబడి దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తగూడెం వాస్తవ్యుడు కీర్తిశేషులు గాజి గోవర్ధన్ మిత్రబృందం మూడువేల మంది భక్తులకు అన్నదానం చేశారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ గౌడ్, జమ్మికుంట సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సందల్ షరీఫ్ కార్యక్రమం విజయవంతం కావడంతో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ కార్యవర్గ సభ్యులు, ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, వైద్య ఆరోగ్య సిబ్బందికి, విద్యుత్ అధికారులకు, వక్ఫ్ బోర్డ్ అధికారులకు, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మహదేవపూర్, జూన్ 8, ప్రభాతవార్త

మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల్లంతైన యువకులు కుటుంబాలను పరామర్శించి ఓదార్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీసం అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు గాను ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వారివెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుం సభ్యులు, బంధువులు ఉన్నారు.

# సిరిసిల్ల వార్త

## రామోజీరావు మాకు స్ఫూర్తిదాయకం

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావులోని క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, దూరదృష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు



ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, రాజిరెడ్డి,, శ్రీకాంత్, పల్లం అన్నపూర్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ ఐ కి జాతీయ మానవ హక్కుల కమిటీ సత్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



బదిలీపై ఇల్లంతకుంట మండలానికి విచ్చేసిన ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ ఆదివారం ఘనంగా సత్కరించింది. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారిని శాలువాతో సత్కరించారు. మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ చైర్మన్ కాసుపాక శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్,సంయుక్త కార్యదర్శులు మనోహర్, నారెడ్డి రాజశేఖర్,బాబు ఉన్నారు.

## రికార్డు స్థాయిలో మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు

సిరిసిల్ల బ్యూరో , జూన్ 8, ప్రభాతవార్త

ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కింద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధిక శాతం మంజూరు చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కోసం 190 కేంద్రాలను ఎక్కువ మొత్తం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మహిళ సంఘాల కు కేటాయించారు. అకాల వర్షాలు, వాతావరణ కారణాలతో రైతుల ధాన్యం ఉత్పత్తులు పాడవకూడదని ఉద్దేశంతో ఏప్రిల్ మొదటి వారంలో 242 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 42,119 రైతుల నుండి 625 కోట్ల విలువైన 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను రికార్డు స్థాయిలో కొనుగోలు చేశారు. మహిళా సంఘం ద్వారా 470 కోట్ల విలువైన ధాన్యం సేకరజిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 470 కోట్ల విలువైన 2.2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32,556 రైతుల నుంచి సేకరించారు. వీటిలో మొత్తం 190 కేంద్రాలు సేకరణ అనంతరం మూసివేశారు. . వీటిలో 32,087 మంది రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయగా, 415 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయి. మిగతా రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు త్వరలో జమ



కానున్నాయి.మహిళా సంఘాలకు రూ. 6 కోట్ల కమిషన్ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో భారీ సంఖ్యలో కేటాయించగా, కొనుగోలు సజావుగా పూర్తి చేశారు. ధాన్యం సేకరణ తుది దశకు చేరుకుంది. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు సేకరించిన ధాన్యం ఒక క్వింటాలుకు రూ.32 కమిషన్ గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన జిల్లాలోని మహిళా సంఘాలకు దాదాపు 6 కోట్ల రూపాయల కమిషన్ కింద దక్కనుంది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఈ నెల 9 వ తేదీన(సోమవారం) జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలుపుటకు సభ నిర్వహించనున్నారు.

## కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), జూన్ 8 ప్రభాతవార్త:



మండలంలోనిపల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల ముత్తమ్మ, పల్లెపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ అత్త బుగ్గ లచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ. 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కరి కుటుంబ సభ్యులకు వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కన్నెబోయిన మహేష్, మాజీ ఉపాధ్యక్షులు దండు ప్రసన్న, మంగ శ్రీనివాస్, మేడి శ్రీనివాస్ స్వామి, వస్తుపుల నరేష్, విజయ్, దండు నవీన్, కొత్తపల్లి నర్సయ్య, శ్రీకాంత్, సత్తయ్య, పర్శరాములు, వెంకట్ రెడ్డి, కుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

జిల్లా కేంద్రములో జరిగే సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 14 నుండి 16 వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని సూచించారు.జిల్లాలోని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల హక్కుల కోసం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. గతంలో పోడు భూముల



సమస్యలపై డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్ల సమస్యలపై అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్ లో కూడా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సిపిఎం పార్టీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సావనపెల్లి రాములు,సామ నర్సింహారెడ్డి,సావనపెల్లి ప్రభాకర్,చిట్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లుకాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

,వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని సీతారాం నాయక్ తండా గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా బానోత్ సుభద్రకు మంజూరు ఐన ఇందిరమ్మ ఇంటి నిర్మాణనికి భూమి పూజ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు భూక్య దేవేందర్ నాయక్, బానోత్ తిరుపతి, రమణ, దావాజీ నాయక్ లు, సీతారాం నాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ భూక్య రవి నాయక్ తదితరులు ఉన్నారు

## నిజాయితీ చాటుకున్న సెస్ అధికారి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని విద్యుత్ శాఖలో పని చేస్తున్న లైన్ మెన్ ఎల్లయ్య ఆదివారం తన నిజాయితీని చాటుకున్నారు. రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన దొంతి శిరీష తన పర్సు ను పోగొట్టుకోగా, మండల కేంద్రంలో లైన్ మెన్ విధులు నిర్వహిస్తున్న అక్కెం ఎల్లయ్య కు దొరికింది.వెంటనే వివరాలు తెలుసుకుని రహీంఖాన్ పేట గ్రామ మాజీ సర్పంచ్ కముటం రాములుకు అందజేశారు. మాజీ సర్పంచ్ బాధితురాలికి అందించారు. పర్సులో 11 వందల రూపాయల నగదుతో పాటు ఆధార్ కార్డు ఉన్నట్లు సమాచారం. నిజాయితీ చాటుకున్న అధికారికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఈనెల 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

భువనగిరి, జూన్ 8 ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఈ నెల నుండి మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30 వ తేది వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని,ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఎలాంటి అపోహ లకు గురి కావద్దని, ఈనెల 30 వరకు చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను పంపిణీ చేయడం జరుగుతుందని , రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# నిరుపేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**⊙రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్**

**⊙ వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమం**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు, గూడు ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందని,ప్రభుత్వం అందించే సహాయం గురించి అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందని ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇల్లు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, నూకలమర్రి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొత్తూరి నరసయ్య, రాజ్ నాయక్, పొట్ల మధు కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల మృతికి ప్రభుత్వం,అధికారుల నిరక్ష్యమే కారణం

**◗ చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**◗వేములవాడ తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలను పరిశీలించిన బి ఆర్ఎస్ నాయకులు**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న ఆలయ గోశాలలో కోడెల మృతికి ప్రభుత్వము అధికారుల నిరక్ష్యమ్లే కారణమని వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారువేములవాడ రాజన్న గోశాలలో కోడేలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో గోశాల ను బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనే కారణమని ఆమె సిఫారస్ లెటర్ ద్వారా గతంలో రాంబాబు అనే వ్యక్తి 60కి పైగా కోడెలను తీసుకువెళ్లి కబేలాలకు తరలించినట్లు ఆరోపణలు రావడంతో కోడెల పంపిణీ నీ అధికారులు నిలిపివేశారని అన్నారు మంత్రి చేసిన నిర్వాకం వల్ల డిసెంబర్ 1నుండి కోడెల పంపిణీ ఆపితే 500 ఉండాల్సిన స్థానంలో 1300కు చేరిన మాట వాస్తవం కదా అని ప్రశ్నించారుస్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా కోడేలన్నీ లంపి స్కిన్ వచ్చి చనిపోతున్నాయని అంటున్నారని ,కానీ వెటర్నరీ డాక్టర్లు మాత్రం సరైన పోషక ఆహారం అందక చనిపోతున్నాయని అంటున్నారనిఇలా సరైన పోషణ లేక కోడెలు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. రోజుకు 10 టన్నుల పశుగ్రాసం వస్తుందని అంటున్నారు కానీ రెండు టన్నులు కూడా గోశాలకు రావడం లేదనీ, మిగిలిన గడ్డి ఎవరు మేస్తున్నారనీ,నెలకు 5లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయనీ ప్రశ్నించారుజూన్15 నుండి ఆలయాన్ని మూసి వేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేస్తున్నారని,దీని ద్వారా రాజన్న సన్నిధికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుండగా కనీసం వారికి సరియైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదనీ ఆరోపించారు. ఇప్పటికైనా సరైన ప్లానింగ్ తో ఆలయ అభివృద్ధి చేయాలని, గోశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్ ,గోస్కుల రవి, నరాల శేఖర్,ముద్రకోలా వెంకటేశం, వాసాల శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్, పోతు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**◗చందుర్తి ఎస్ఐ రమేష్**

చందుర్తి జూన్ 8 ప్రభాతవార్త:



రాజీమార్గమే రాజమార్గం అని, ఈనెల 9వ తేదీ నుండి 14వ తేదీన జరగనున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కక్షదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గతంలో ఉన్న కేసుల రాజి కోసం జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ ఆదాలత్ నేపథ్యంలో పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించుకునేల పోలీసులు మీకు సహకరిస్తారని తెలిపారు. కేసులను ఎత్తివేయ డానికి జాతీయ లోక్ అదాలత్ న్యాయ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా తీసుకొచ్చిన గొప్ప అవకాశం మీ యొక్క విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకుని వీలుందని, సమాజంలో శాంతి పరిరక్షణకు ఇది మార్గదర్శకత్వం అని పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ పిలుపునిచ్చారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

**పసర ఎస్ ఐ ఏ. కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త:

రాజీమార్గం రాజా మార్గమని, కక్షలు కార్పణ్యాలతో ఏమి సాధించలేమని,రాజీపడితే ఇద్దరు గెలిచినట్టేనని ఈ నెల 14 వరకు జరిగే లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షిదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని,పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. ఈనెల సోమవారం 09.06.2025 నుండి 14.06.2025 శనివారం వరకు లోక్ అదాలత్ జరుగుతుంది. కావున, జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని గోవిందరావు పేట మండల ప్రజానీకానికి సూచించారు.

# వేములవాడ వార్త

## రాజన్న సన్నిధికి భక్తజనసందోహం

**- స్వామివారిని దర్శించుకున్న 55వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త.







వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం సెలవు దినం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు జనసందోహంగా మారాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 55వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మూడపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి జూన్ 8 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో( గోలి ) మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు పోచమ్మకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది, మున్నూరు కాపు గోలి సంఘం మహిళలు డప్పు చప్పుళ్లు, బైండ్ల వారి నృత్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్‌లో కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**
నేటి విద్యా విధానంలో కృత్రిమ మేధస్సుకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సీబీఎస్ఇ నిపుణులైన బి.రవి కిరణ్,చారు దింగ్రతో కలిసి,ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించిన తరగతి గదిలో కృత్రిమ మేధస్సు వాడకంపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.వాటిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషించినట్లయితే నేటి పోటీ ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉండడమే కాకుండా పై చేయి సాధించిన వారవుతారని అభిప్రాయపడ్డారు. నేడు అగ్ర దేశాలైన స్వీడన్, స్విజర్లాండ్, అమెరికా, బ్రిటన్ లో కృతిమ మేధస్సు పట్ల విశ్లేషణ జరుగుతున్నదని చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో కృతిమ మేధస్సు అమలుపరచడం పట్ల ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతమైన



విద్యను అందించడం జరుగుతుందని చెప్పారు.అవగాహన సదస్సులో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి పలు చిత్రమాలికలు ఆకర్షణీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## జనావాసాలకు దూరంగా
## ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణమా ?

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండల కేంద్రం లోని మండల పరిషత్ ఆవరణంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం పనులను వెంటనే నిలిపి వేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి కోరుతున్నారు. వీరు మాట్లాడుతూ జనావాసాలకు దూరంగా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం జరిగితే అది ఎవరికీ ఉపయోగమని, ముఖ్యంగా వృద్దులు ఆరోగ్య సమస్యలకు సంబందించి చికిత్స నిమిత్తం గ్రామం నుండి నూతనంగా నిర్మాణం అయ్యే ఉప కేంద్రానికి రావటానికి ఎలా సాధ్యం అవుతుందని, దాదాపు కిలోమీటర్ దూరంలో నిర్మాణం అయితే వృద్ధులు అక్కడికి ఏ విధంగా వస్తారో తెలపాలని వారు అంటున్నారు. ప్రజా అవసరాల కోసం చేపట్టే ప్రభుత్వ నిర్మాణాలు ఎవరికీ చెప్పకుండా, చాటుగా, గుట్టు చప్పుడు కాకుండా చేయవల్సిన అవసరం ఏముందని సిపిఐ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉపకేంద్ర నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలని, గ్రామం మధ్యలో తగు స్థలం చూసి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. లేదంటే ప్రజా సంక్షేమం కోసం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఇందులో సిపిఐ పార్టీ నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గూడెం లక్షీ ్మ, తేరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**•15 ఏళ్ల అనంతరం కలయిక**

**మానకొండూర్,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో 2009-10 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. 15 ఏళ్ల అనంతరం చదువు కున్న బడిలో విద్యార్థుల కలయికతో వాళ్ల ఆనందానికి అంతులేకుండా పోయింది. విద్యార్థి దశలో పాఠశాలలో చదువుకున్నప్పటి చిలిపి చేష్టలు తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. మనలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం అండగా నిలవాలని అనుకున్నారు. ఆనాటి గురువులకు పూలమాల శాలువాతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేపట్టారు. అనంతరం ఆటపాటలతో కేరింతల మధ్య వేడుకలు జరుపు కున్నారు. ప్రధానోపాధ్యాయులు మురిలీ నాయక్, ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ఉమారాణి, హరిప్రియ, శారద, శ్రీనివాస్, మంజుల, వేణు గోపాల్, పవన్ కుమార్, బండి పరుశరాములు, వ్యాయామ ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## సాన్వి బ్యాడ్మింటన్
## విజేతలు బహుమతులు ప్రదానం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ రేకుర్తి లోని సాన్వి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సాన్వి బ్యాట్మెంటన్ టోర్నమెంట్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగింది. ఈ టోర్నమెంట్లో రెండు విభాగాలుగా ఆటలు జరుగగా మొదటి విభాగం 35 ప్లస్ విభాగంలో 100 మందికి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఛాలెంజ్ గా జరిగిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఫైనల్ గా విజేతలుగా నిలిచిన వారిలో శరత్ కుమార్ (హుజురాబాద్), శ్రీకాంత్ (హుజురాబాద్), విజితలుగా నిలిచారు.అలాగే 35 ప్లస్ విభాగంలో రన్నర్ గా కరీంనగర్ కు చెందిన చారి,రాజు లు నిలిచారు. అలాగే రెండవ విభాగం అండర్ 18 విభాగంలో బాలికలకు బాలురకు వేరువేరుగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో అండర్ 18 బాలుర విభాగంలో విన్నర్ గా సంజయ్, హర్షవర్ధన్ విజేతలుగా నిలిచారు. అలాగే రన్నర్ గా శ్రీజ్ఞాన్, క్షి తిజ్ లు గెలుపొందారు.అలాగే బాలికల విభాగంలో విన్నర్ మేఘన,సంజన,రన్నర్ గా వైశాలి, హర్షిత లు విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారికి సాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్ విజేతలకు 3000 రూపాయల నగతి బహుమతితో పాటు మెమోటో బహుకరించారు. మునిందర్ మట్లాడుతూ సాన్వి విద్యాసంస్థల ద్వారా నేవీ, ఆర్మీ, డిఫెన్స్ ఉద్యోగాలలో సాన్వీలో శిక్షణ పొందిన 300 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందాలని వారికి సాన్వి ద్వారా చదువుతోపాటు క్రీడలు శిక్షణ ఇచ్చి దేశానికి సేవ చేసే పౌరులుగా తీర్చిదిద్దామన్నారు. అలాగే బ్యాట్మెంటన్ రంగంలో ఉత్సాహం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సాన్వి విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. రాబోయే రోజులలో బ్యాడ్మింటన్ క్రీడను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని సాన్వి విద్యాసంస్థలు అధినేత మునీందర్ అన్నారు.

## వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన టి. రాజవ్వ( 76 ) అనే వృద్ధురాలు వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఆదివారం తెలిపారు. మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం గ్రామానికి చెందిన రాజవ్వ అనే వృద్ధురాలికి గత నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మనస్థాపనకు గురై గ్రామానికి చెందిన రైతు వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## కేజీబీవీలో అతిథి అధ్యాపకుల
## దరఖాస్తుల ఆహ్వానం

**చిగురు మామిడి, ప్రభాతవార్త:**
చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తుర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ ఒకేషనల్ కోర్సు ప్రారంభమవుతున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సుజాత తెలిపారు. నూతనంగా ప్రారంభం అయ్యే ఈ ఒకేషనల్ కోర్స్ బోధించుటకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకొను వారు ఇంగ్లీష్, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ సబ్జెక్టు కలవారు మాత్రమే అర్హులు. అలాగే సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు బీఈడీ, ఎం,కాం (టాక్సేషన్) చదివి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల కేంద్రంలోని కస్తుర్భా గాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో నీటి వసతి కల్పించండి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండల కేంద్రం లోని మొదటి అంగన్వాడీ కేంద్రం లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని టీచర్ ధనలక్షి ్మ కోరుతున్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడీ కేంద్రం ప్రారంభం అవుతుందని, పిల్లలకు త్రాగు నీరు, ఇతర అవసరాలకు ఉపయోగించే నీటి సౌకర్యం లేకపోవడం వలన ఇబ్బందులు పడవలసి వస్తుందని అంటున్నారు. గత కొన్ని నెలల కిందట కాంట్రాక్టర్ నీటి వసతి కోసం వాటర్ ట్యాంక్, పైపులు బిగించి పూర్తి స్థాయిలో కంప్లిట్ చేయకుండానే వదిలి వేశారని, సదరు కాంట్రాక్టర్ కు ఎన్ని సార్లు ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకోని వెంటనే నీటి వసతి కల్పించాలని అంగన్వాడీ కేంద్రం టీచర్, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## లక్ష్మీపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్షీ ్మపూర్ గ్రామంలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. రజకుల కులదైవమైన మడేల్ అయ్యా నూతన విగ్రహా ప్రతిష్టాపన లో భాగంగా బోనాలు చేపట్టారు. రజక కులస్తులు ఇంటింటా పోచమ్మ తల్లికి బోనాలు చేపట్టి డప్పు చప్పులతో ర్యాలీగా తరలి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి పిల్లాపాపలను పాడి పంటలను పశువులను చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో..గ్రామరజక సంఘం అధ్యక్షులు నగునూరి సంపత్, పున్నం ఒదెలు, నగునూరి కుమార్, అంతగిరి ఓదెలు, పున్నం కొమురయ్య, పున్నం తిరుపతి, పున్నం బక్కయ్య, నగునూరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం, ఒకే ఎన్నిక బిజేపీతోనే సాధ్యం

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:



దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనే మార్పు సాధ్యమవుతుందని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి దోమల మహేష్ అన్నారు. ఆదివారం బయ్యారం బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన వన్ నేషన్, వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రధాని మోదీ తోనే సాధ్యం అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నా ఇంకా బ్రిటిష్ విధానాలను అవలంభిస్తున్నామని విమర్శించారు. దేశంలో ఎన్నికల సమయంలో మంత్రులు, నేతలు ఆయా రాష్ట్రాలకు ప్రచారాలకు వెళ్లడం వల్ల వారి నియోజకవర్గంలో సమయాన్ని కేటాయించలేకపోతున్నారన్నారు. ఎన్నికల వచ్చినప్పుడల్లా ఉపాధ్యాయులు మూడు నెలల పాటు శిక్షణ తీసుకుంటూ అదే పనిలో ఉంటున్నారని దీంతో పనిగంటలు వృధా అవుతున్నాయన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విషయంలో మేధావులు, అన్నివర్గాల ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రామారావు, తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, బొల్లి రామ్మూర్తి, శ్రీనివాస్, చంద్రయ్య, క్రాంతికుమార్, జై ప్రసాద్, రాంబాబు, విశ్వేశ్వరరావు, ఉపేంద్ర, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రతిష్టతను అంతర్జాతీయంగా పెంచింది

**-బిజెపి భద్రాద్రికొత్తగూడెం**

**జిల్లాఉపాధ్యక్షులు రామచంద్రనాయక్**

గార్ల, జూన్8 ప్రభాతవార్త:

ప్రదానమంత్రి నరేంద్రమోడి ఆద్వర్యంలో 11సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్ అమృతకాలంలో ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశదౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమై భారతదేశ ప్రతిష్టతను అంతర్జాతీయంగా మరింతగా పెంచిందని భారతీయ జనతాపార్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచంద్రనాయక్ అన్నారు. వికసిత్ భారత్ అమృతకాలం సేవ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అద్యక్షులు నక్క శివకృష్ణ ఆద్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో మైనార్టిరాష్ట్ర కార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, జిల్లానాయకులు నేలం నాగేంద్రబాబు, లతో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలు అనగా 420హామీల మోసంగా గుర్తించడం జరిగిందని, ఇంధిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు మంజూరు చేసి వారి సొంతింటి కలనేరవేర్చాల్సింది పోయి ఇంధిరమ్మ కమిటిల పేరుతో పార్టి కార్యకర్తలకు ఇచ్చుకోవడం దౌర్భాగ్య స్థితి అని ఆరోపించారు. 11సంవత్సరాల మోడి ప్రభుత్వ విజయాలు, రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు బిజెపి పార్టి కార్యకర్తల ఆద్వర్యంలో ప్రతిఇంటికి చేరుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి కృషిచేయాలని కోరారు. రాష్ట్రబిజెపి పార్టి పిలుపులో భాగంగా పర్యావరణ దినోత్సవం, యోగాడే, శ్యాంముఖర్జీ బలిదాన్ దీవస్, ఎమర్జెన్సిడే విదించిన 50సంవత్సరాలు పూర్తి తదితర కార్యక్రమాలు విజయవంతంగా మండల పరిధిలో అన్నిగ్రామాలలో అమలు చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా,మండల నాయకులు నేలం నాగేంద్రబాబు, గుగులోత్ దేవా, జక్క సత్యనారాయణ, గోన దేవేందర్, వట్టికూటి వీరస్వామి, గుగులోత్ రాంబాబు, జస్వంత్ ఠాగూర్, వెంగలి బుచ్చిబాబు, గోన సాయికృష్ణ, దామర్ల సుబాష్‌చంద్ర, గుగులోత్ గణేష్‌నాయక్, తదితరులున్నారు.



## ఒక్కో కార్డుపై 4,5కేజిల కటింగ్

**-సామాన్యులను దొచుకుంటున్న రేషన్ డీలర్లు**

**-రేషన్ దుకాణాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు**

**-ఒక్కొక్కరి వేలిముద్ర నిర్ధారణకై 20నిమిషాల పైగా సమయం**

**-బారులు తీరిన లబ్ధిదారులు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డుదారులకు వర్షాకాలం సందర్భంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో మూడు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ నెలలోనే ఇవ్వాలని నిర్ణయించింది. ఇది కొంతమంది రేషన్ డీలర్లకు వరంగా మారింది. ఒక్కో కార్డుపై సుమారు 4,5కేజిల బియ్యాన్ని కటింగ్ చేస్తున్నారు. ఇదేంటని డీలర్లను లబ్ధిదారులు ప్రశ్నిస్తే అది అంతే మీ ఇష్టం ఉంటే తీసుకొండని లేకుంటే లేదని లబ్ధిదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోనే కాకుండా జిల్లాలోని పలు రేషన్ దుకాణాల్లో ఇదే తంతు జరుగుతుందని లబ్ధిదారులు అంటున్నారు. ఇట్టి విషయంపై సంబందిత మండల, జిల్లా అధికారులు చొరవ తీసుకొని బియ్యాన్ని కటింగ్ చేస్తున్న రేషన్‌డీలర్లపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

**-రేషన్ దుకాణాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒక్క నెలలోనే పంపిణీ చేయాలనే నిర్ణయంతో రేషన్ దుకాణాల వద్ద ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వాలు సన్నబియ్యం ఇస్తుండడంతో లబ్ధిదారులు పెద్దఎత్తున రేషన్ దుకాణాలకు వెళ్లడంతో దుకాణాల వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. ఒక్కో రేషన్‌కార్డుకు మూడు సార్లు వేలిముద్ర పెట్టాల్సి రావడంతో సుమారు 20నిమిషాలకు పైగా సమయం పడుతుందని తద్వారా లబ్ధిదారులు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఒకేసారి వేలిముద్ర పెట్టుకొని మూడునెలల రేషన్ బియ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ప్రభుత్వాలను కోరుతున్నారు.

## కొత్తపేటగంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు మార్చి ప్రారంభించిన ఎమ్మెల్యే

బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 8.

బయ్యారం మండలం కొత్తపేటగంధంపల్లి గ్రామంలో ప్రతి ఆధివారం ఎంతో ట్రాఫిక్ తో నడిచే సంతను ప్రమాదాలు నీవరించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువుపై ట్యాంకు బండ్ నిర్మాణ పనులు తొందరగా పూర్తి కావస్తున్న సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆదివారం కొత్తపేటగంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు మార్చి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేసిన ఎమ్మెల్యే కీ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అతి త్వరలో కొత్తపేట గంధంపల్లి గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయిస్తానని హామీ ఇచ్చారు. కారుబోతుల రామ్మూర్తి,సురేష్,కొల్లిపాక రవి,పుల్లూరి బాలరాజు, పెనుగొండ పుల్లయ్య,బొమ్మ కంటి రాంబాబు,బుర్ర దుర్గారావు,కొండ సంతోష్, మరికంటి శ్రీను,భూక్య శ్రీను,బానోతు రాజు, పాతూరి శ్రీను, రామయ్య, యాకూబ్,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈలో 64వ ర్యాంక్ సాధించిన సొనియాకు సన్మానం

మరిపెడ,జూన్8,ప్రభాతవార్త:



మండలంలోని లచ్చతండాకు చెందిన సోనియా జేఈఈ ఎస్టీ కేటగిరిలో ఆల్ ఇండియా 63వ ర్యాంకు సాదించింది. నిరుపేద కుటుంబానికి చెందిన కిస్టు-సుజాతలు రోజువారి కలీ పనిచేసుకుంటూ తమ కుమార్తె సోనియాను ఈఎంఆర్ఎస్ సిఒఈ కురవి గురుకులంలో చదివిస్తున్నారు. ఈ క్రమంలో సోనియా జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆల్ఇండియా కేటగిరిలో 63వ ర్యాంకు సాదించడంతో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి గుగులోతు రవి సన్మానించారు. నరేందర్, కిషన్, నీలా, జామ్లు, భగవన్య, శ్రీను, తండావాసులు పాల్గొన్నారు.

## మాగంటి గోపినాథ్ మరణం పార్టీకి తీరని లోటు

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని బయ్యారం బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. ఆదివారం వారి మరణానికి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన మాగంటి గోపినాథ్ ఎంతో సౌమ్యుడని, ప్రజల్లో మంచి నాయకునిగా పేరు సంపాదించాడని కొనియాడారు. మాగంటి గోపినాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బైక్ అదుపు తప్పడంతో వ్యక్తికి గాయాలు

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:

బయ్యారం మండల కంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంకు సమీపంలోని రహదారిపై వాహనదారుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ అదుపుతప్పి ప్రమాధానికి గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వాహనం నడుపుతున్న జిల్లాలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన తుంగర నాగేందర్‌కు బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో 108వాహనంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## జూన్ 30వరకు మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వబడును

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్8,ప్రభాతవార్త:

రేషన్‌కార్డుదారులకు జూన్ 30వ తేది వరకు జూన్,జూలై,ఆగస్టు మూడు నెలలకు సంబందించిన రేషన్ బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని జిల్లా సివిల్ సప్లై అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 15వరకు మాత్రమే రేషన్ బియ్యం ఇస్తారనేది తప్పుడు ప్రచారమని అట్టి ప్రచారాన్ని ఎవరు కూడా నమ్మవద్దన్నారు. ఈ నెల 30వరకు మూడు నెలలకు సంబందించి వేలిముద్రలను తీసుకొని రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు.

## మంత్రి ఆదేశాల మేరకు మృత బాలురకు పోస్ట్‌మార్టం

మహదేవపూర్, జూన్ 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద శనివారం ఆరుగురు బాలురు 13ఏండ్ల నుండి 19ఏండ్ల వరకు గల బాలరు గల్లంతైన సంఘటనలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు ఆరుగురు బాలురైన అంబట్‌పల్లికి చెందిన పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు మధుసూదన్(18), పట్టి శివ మనోజ్(15), తొగరి రాజు కుమారుడు రక్షిత్(13), కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్(16), కొర్లకుంట గ్రామానికి చెందిన పండు(18), రాహుల్(19)ల మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.

# కార్మిక రాజ్యం కోసం కార్మికులంతా పోరాడాలి

- టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం
- గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో టియుసిఐ జిల్లా మహాసభ

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



కార్మిక రాజ్యం కోసం కార్మికులంతా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ)రాష్ట్రప్రధానకార్యదర్శి కె.సూర్యం అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో టియుసిఐ పెద్దపల్లి జిల్లా మహాసభ ఆదివారం జరిగింది. మహాసభ ప్రారంభం కంటే ముందు పోచమ్మ గుడి వద్ద నుంచి ప్రెస్‌క్లబ్ వరకు కార్మిక ప్రదర్శన కొనసాగింది. అనంతరం టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలో ముఖ్యవక్తలుగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడుతూ దేశంలోని 43కోట్ల మంది కార్మిక వర్గాన్ని కట్టుబానిసలు చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు కుటిల ప్రయత్నాలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చిందని,పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై సైతం దాడిని కొనసాగిస్తున్నదని, ప్రభుత్వరంగ




సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేదరికం,నిరుద్యోగాన్ని, ఆకలి చావులను మోడీ ప్రభుత్వం పెంచుతున్నదని అన్నారు. రాజ్యాంగ సంస్థలను సైతం కుటిల బుద్ధితో నిర్వీర్యం చేస్తున్న వాస్తవాలను కార్మికవర్గం అర్థం చేసుకోవాలని అన్నారు. కార్మికోద్యమాలను మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసం ఇచ్చిన సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటూ ఉత్తర కుమారుడిలా ప్రగల్బాలు పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 73 కనీస వేతనాలు జీవోలను గెజిట్ చేయకుండా అడ్డుపడుతున్నాడని, గత ప్రభుత్వ విధానాలను నేటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తూ పరిశ్రమ అధిపతులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వీటిపైన కార్మిక వర్గం మరింత చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జరుగుతుందని, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరిట దేశంలో మారణ హోమాన్ని సృష్టిస్తున్నదని, ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేసి కనీసం శవాలను సైతం ఇవ్వకుండా అత్యంత హీనంగా వ్యవహరిస్తున్నారని, ఎన్‌కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలలు కన్న తెలంగాణ సమాజం మరో దఫా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, గూడూరు వైకుంఠం, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, తూళ్లశంకర్, కలవల రాయమల్లు, ఋషిపాక దేవయ్య, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, జి.నరేష్, కోడిపుంజుల లక్ష్మి, మాటేటి పోషం, చిలక రాజు, తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలుతోపాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అమ్మ నాన్నకు ప్రేమతో ఘన సత్కారం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



రామగుండం నియోజకవర్గం పరిధిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, స్కూల్ కరస్పాండెట్స్‌కి రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘన సత్కారాలను ఏర్పాటు చేస్తున్నారు. నేడు గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్‌లో అమ్మ నాన్నకు ప్రేమతో అనే పేరున ఈ మహాత్కర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులచే సన్మాన కార్యక్రమాలు, అలాగే అమ్మ ఇచ్చిన జీవం, నాన్న ఇచ్చిన ధైర్యం, గురువుల ఇచ్చిన జ్ఞానం నా ఈ విజయం అంటూ అమ్మ నాన్నకు ప్రేమతో సత్కారం చేయడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సత్కార కార్యక్రమాలు చేసి పలువురిచే అభినందనలు అందుకున్నారు. ఈసారి కూడా తల్లిదండ్రులకు, గురువులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సన్మానించడం,ఆ చదువుల తల్లిని సన్మానించినట్లుగానే భావిస్తున్నామని కందుల సంధ్యారాణి అభిప్రాయపడుతున్నారు.నేడు బృందావన్ గార్డెన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నియోజకవర్గం పరిధిలోని అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులను తీసుకొని కార్యక్రమానికి రావాలని, వారికి సన్మానాలను,సత్కారాలను అందింపచేయాలని సంధ్యారాణి కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ శిబిరాన్ని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరైప్రారంభించారు.ఈసందర్భంగా కరీంనగర్ స్క్రినెస్ హాస్పిటల్ డాక్టర్ కిరణ్ ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో వంటి గుండె వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీచేశారు. లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ క్యాస శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు కె.రాజేందర్, గంగాధర్, ముడతనపల్లి సారయ్య, గుండరాజు, పాకాల గోవర్ధన్‌రెడ్డి, పోకల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈసాల తక్కళ్లపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే, మక్కాన్‌సింగ్ సేవా సమితి చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవని అన్నారు. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈసాలతక్కళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని హామీఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


***నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త***

ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నర్సంపేట టిజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టిజెఎస్ కార్యాలయంలో తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది విద్యార్థులు అమరులైన ఉద్యమకారులు ప్రాణాలకు లెక్కచేయకుండా తెగించి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ పార్టీ అని చెప్పుకున్నటువంటి టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు రెండుసార్లు ప్రభుత్వాన్ని అప్పజెప్పడం జరిగిందని, ప్రభుత్వాన్ని ఏలినటువంటి టిఆర్ఎస్ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వకపోవడం, ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో జరిగినటువంటి ఉద్యమాన్ని కేసిఆర్ హైజాక్ చేస్తున్న విషయం తెలంగాణ ప్రజలకు తెలిసింది. తెలంగాణ ఉద్యమకారులను నిరుత్సాహ చెంది మూడవ సారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని 250 గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్ ఉచిత సంక్షేమ పథకాలతో కూడినటువంటి గుర్తింపు కార్డు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ఎన్నికలలో హామి ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో ఇప్పటి వరకు ఉద్యమకారుల గుర్తించి ఆలోచించకపోవడం విచారకరం అన్నారు.




## సిబిఎస్ఐ అడ్మిషన్స్‌ను పర్యవేక్షించిన ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ

**యైటింక్లయిన్‌కాలనీ,ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో సిబిఎస్ఇ సెలబస్ అడ్మిషన్స్ కోసం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టలను ఎడ్యూకేషన్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ ఆదివారం పర్యవేక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. అడ్మిషన్స్ విధానం పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి సిఫారసులు గాని, ఒత్తిళ్లకు గాని తావులేకుండా కేవలం విద్యార్థుల ప్రతిభ ఆధారంగానే జరుగుతుందని తెలిపారు. 80:20 (సింగరేణి:సింగరేణేతర) విధానం పాటించడం జరుగుతుందని తెలిపారు.

## త్యాగాలు ఒకరివి...భోగాలు మరొకరివి

**బీసీ, ఎస్సీ, ఎస్టీల జెఏసి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్**

**అమరవీరుల స్థూపంకు బీసీ, ఎస్సీ, ఎస్టీల అమరవీరుల స్థూపంగా నామకరణ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



త్యాగాలు ఒకరివి...భోగాలు మరొకరివని బీసీ, ఎస్సీ, ఎస్టీల జెఏసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి చిలువేరు శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు 1200 మంది ప్రాణ త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో భోగాలు మాత్రం అగ్రకులరెడ్డి, రావులు అనుభవిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అమరవీరుల స్థూపాలకు తెలంగాణ బీసీ,ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని రాసి పెట్టాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వి.శారదన్ మహరాజ్ ఆదేశానుసారం బిసి, ఎస్సీ,ఎస్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు మాతంగి రేవంత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న అమరవీరుల స్థూపానికి బీసీ,ఎస్సీ,ఎస్టీ అమరవీరుల స్థూపం అని నామకరణం చేశారు.రాబోయే రోజుల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలు రాజ్యాధికారంలోకి రావాలని,ఈ ప్రజలు రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడే ఈ 1200 మంది అమరవీరులకు అసలైన నివాళి అర్పించినట్టని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు ఎదుల్ల శంకరయ్య, అవునూరి సతీష్, ఆషాడం ముకేష్, కుక్క అవినాష్, కనకం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా వాణి రద్దు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు 9 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు .

# బోనాల పండుగలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త





మల్యాల మండలం నూక పల్లి గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల పండుగ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మహిళల తో కలిసి బోనమెత్తి జాతరలో పాల్గొన్నారు, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఇదిలా ఉండగా, నూక పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనులను మేడిపల్లి సత్యం పరిశీలించారు, ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ నమూనా ప్రకారం లబ్ధిదారులు నిర్మాణం చేపట్టి, పనులు పూర్తి చేసుకోవాలన్నారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దారం ఆది రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ మండల శాఖ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నాయకులు మ్యాక లక్ష్మణ్ కానకుంట్ల జలంధర్ ,మిల్ట్రీ శ్రీనివాస్ ముద్దాం శ్రీనివాస్, కంచర్ల లక్ష్మాచారి కోరేపు వెంకటేష్ రామగిరి మురళి మర్రి లక్ష్మణ్ చెలుమెల్ల భూమేష్ బండి రవి రమణ కంటే అరుణ్ కట్కూరి ప్రసాద్ పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## విగ్రహాలను విరాళంగా అందించిన మాజీ సర్పంచ్ దంపతులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మడేలేశ్వర స్వామి ఆలయానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, దంపతులు విగ్రహాలను విరాళంగా అందజేసి బత్తిని చాటుకున్నారు రజక సామాజిక వర్గం దైవమైన మడేలేశ్వర స్వామి ఆలయానికి విగ్రహాలను అందించడం ఎంతో పుణ్యం చేసుకుంటే కలుగుతుందని ఆ మాజీ సర్పంచ్ దంపతులు అన్నారు ఈ సందర్భంగా రజక సామాజిక వర్గం వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పడమటి మల్లయ్య ఉపాధ్యక్షులు మూసాపూరి తిరుపతి నాయకులు పడమటి నరసయ్య రాజేశం లచ్చయ్య శంకరయ్య మూసాపురి నరసయ్య వెంకటి రాజేష్ మల్లేశం కనుకయ్య లచ్చయ్య ఎల్లయ్య భూమయ్య తిరుపతి సంపత్ ఎడవెల్లి శంకరయ్య సంపత్ కిట్టు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాతలను అభినందించి ఆశీర్వచనాలను అందజేశారు

## పాఠశాలకు బీరువాలు, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

కట్టంగూర్, జూన్ 8, ప్రభాతవార్త



బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కంచర్ల రామకృష్ణారెడ్డి, వారి కుమారులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా పాఠశాలకు బీరువా, 2 ర్యాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ , కంచర్ల శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,జితేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయురాలు మరుధ్వతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు రేణుక , సాహితి రాములమ్మ ,శోభ, తల్లిదండ్రులు గ్రామస్తులు , యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి

గంగాధర,ప్రభాత వార్త..



తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు ఈ ఘటన కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటయ్య పల్లి గ్రామంలో ఆదివారం రోజున చోటుచేసుకుంది గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల గంగారెడ్డి ఇంటికి తాళం వేసి త్రాగునీరు తేవడానికి వెళ్లి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న 33 తులాల పైగా బంగారంతో పాటు వెండి నగదు ఎత్తుకెళ్లినట్లు నిర్ధారణకు వచ్చారు గంగాధర పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేస్తున్నామని. ఎస్ ఐ.వంశీ కృష్ణ తెలిపారు

## దేవదాసు ను సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జూన్ 8, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం షాల్తోతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కాటం వెంకన్న, బెల్లి సత్తయ్య, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్, ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చోళ్ళేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐసెట్ 2025 సెట్ విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి.

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 8



ఎంబీఏ మరియు ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే తెలంగాణ ఐసెట్ 2025 ప్రశ్నాపత్రాల సెట్ ను ఆదివారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి ఎంజియూలో విడుదల చేశారు. తొలి విడత పరీక్షకు " ఈ" సెట్ ను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. మూడు విడతలుగా జరగనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షకు సెట్‌ను పరీక్షకు ముందు విడుదల చేస్తారు.ఈ కార్యక్రమంలో ఐసెట్ 2025 చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఆచార్య శ్రీరామ్, ఆచార్య ఇక్బాల్, కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

చిట్యాల, జూన్ 8, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అంద జేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి జిల్లా కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ పట్టణ శాఖ సమావేశానికి హాజరైనారు. ప్రతి వార్డులో 11 మొక్కలు నాటాలని ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చిక్నిలమెట్ల అశోక్, భానుక ఉదయ్, భానుక సాగరిక, కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను, ముక్కామల పరమేష్, నల్ల మల్లారెడ్డి, బొక్క ధనుంజయ రెడ్డి, కన్నెబోయిన మురళి, దామరోజు నాగరాజు, పాలకురి వెంకటేష్, సిలివరు సతీష్ లు ఉన్నారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త జూన్ 8



నేడు తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులు గా ప్రమాణ స్వీకారం చేయనున్న అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , , గువ్వల మహేష్ ఉన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న రోడ్లు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 8



నక్కలపల్లి ,తొండల్ వాయి వెళ్లే రోడ్లు అక్రమంగా దున్నడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు, నల్లరోడును అనుకోని దున్నడం వలన ఎదురుగా ఏదైనా వాహనం వచ్చినట్లయితే ఇంకో వాహనం వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆ దారిలో ప్రయాణించే వాహన చోదకులు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ఇలా దున్నడం ఎంతవరకు సమవజసం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జూన్ 8, (ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1992-93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 125మంది పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సదానందం, దేవకర్నలను బోకేలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకొని చదువునేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒకసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండ్యాల రాజు, మేర్గు శ్రీనివాస్‌రెడ్డి, అంద్రు రత్నాకర్‌రెడ్డి, బొమ్మినేని సంధ్యారాణి, జెట్టబోయిన సురేష్, నరేందర్, అమ్మ మల్లయ్య, లింగమూర్తి రమేష్, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి పోతరాజు బాబు సస్పెండ్

నర్సంపేట, జూన్ 8, (ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నుండి రెండవ వార్డు(కమలాపురం) అధ్యక్షుడు పోతరాజు బాబు సస్పెండ్ అయినట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాలతో పట్టణ కమిటీ నిర్ణయం మేరకు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు అధ్యక్షుడు పోతరాజు బాబు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందు బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్‌కు గురైనట్లు వారు తెలిపారు.

## దుగ్గొండి ఎస్ఐగా రావుల రణధీర్ బాధ్యతల స్వీకరణ

దుగ్గొండి, జూన్ 8, (ప్రభాతవార్త




దుగ్గొండి ఎస్ఐగా రావుల రణధీర్ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లాడన్నారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి దుగ్గొండి ఎస్ఐగా బాధ్యతలపై వచ్చారన్నారు. దుగ్గొండి మండలంలో శాంతి భద్రతల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, జూన్ 8, (ప్రభాతవార్త

మంథని మజీ ఎమ్మెల్యే పుట్ట మధు కాటారం మండలంలోని గంగారాం గ్రామంలో చిట్యాల దుర్గయ్య అనారోగ్యం తో మరణించగా, మారాపాక మధునమ్మ, మరియు నీలాల బాలయ్య కారు యాక్సిడెంట్ లో మరణించగ వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. వారితో పాటు బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, పూర వెంకటేశ్వర్‌రావు, ఉప్పు సంతోష్, కొండపర్తి రమేష్, గాజుల విక్రమ్ కుమార్, చిట్యాల సమ్మయ్య, తదితరులు ఉన్నారు.



## క్యాబినెట్‌మంత్రి అట్లూరిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎడ్ల శ్రీరాయాదవ్

గార్ల, జూన్8 (ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి శాసనసభ్యులు అట్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆదివారం ఆయన సొంతనివాసంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరాయాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్రమంత్రి అట్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎడ్ల శ్రీరాయాదవ్ మాట్లాడుతు కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని ఓటమిని విజయాలుగా స్వీకరిస్తు పార్టీని నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ధర్మపురి శాసనసభ్యులుగా గెలిచి రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం కాంగ్రెస్‌పార్టీ నిబద్ధతకు నిదర్శమన్నారు. రాహుల్‌గాంధీ, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తు రాష్ట్రమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెస్‌పార్టీకి నిదర్శమన్నారు. ఎన్ఎస్‌యుఐ నుండి మాతో కాంగ్రెస్‌పార్టీలో కలిసి పనిచేస్తున్న మాసోదరుడు అట్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి వరించడం పార్టీని నమ్ముకుని ఉంటే ఏనాటికైనా సదవకాశాలు దక్కుతాయని అనడానికి నిదర్శమని ఆయన అన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కోరంకనకయ్య

గార్ల, జూన్8 (ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్టీ నాయకులతో కలిసి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత మండలంలో మున్నేరు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి ప్రాజెక్టు నిర్మాణ సాధ్యసాధ్యాలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అనంతరం స్వాతంత్ర్యసమర యోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి కొమరయ్య శత జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నాయకులు బాబులాల్ అరుణతో వివాహ కార్యక్రమం, మర్రిగూడెం జరిగిన మాలోత్ అశోక్ సోనియా వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తంబూరి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్‌లాల్, మండల యూత్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందనాల రాజీవ్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్యా నాగేశ్వరావు, జిల్లానాయకులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ రాంసింగ్, మాన్‌సింగ్, పొట్ల కిషన్, కట్టా శ్రీనివాస్, జాస్తి సత్యనారాయణ, సాగర్‌బాబు, లింగాల నాగేశ్వరావు, కోలకుమార్ గౌడ్, మీరాపటాన్, బాదావత్ రవి, ఎద్దులకృష్ణ, గుగులోత్ శ్రీను, అశోక్, హథిరాంనాయక్, బాజీ, టిపిసిసి సోషల్‌మీడియా మండల కోఆర్డినేటర్ గుడిచుట్టు నవీన్‌యాదవ్, పిల్లలమర్రి వీరస్వామి, కార్యకర్తలు, ఇరిగేషన్ డిఈ రమేష్‌రెడ్డి, ఏఈ వంశీ, తదితరులు ఆయా కార్యక్రమాలలో ఆయన వెంట ఉన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, జూన్ 8 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003!!2004 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రెండు దశాబ్దాల అనంతరం పూర్వ విద్యార్థులు కలిసి నిర్వహించిన సమ్మేళనం ఆద్యాంతం ఆకట్టుకుంది. ఒకరినొకరు పలకరించుకుంటూ జీవిత సత్యాలను నెమరు వేసుకొని ఆనందంతో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల అనుభవాలను చెబుతూ నిర్వహించిన సమ్మేలను అపూర్వంగా జరిగింది. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టూ టీచర్ల రాజేందర్, పెరుమాండ్ల రాజు, నాగపురి వెంకటేష్ గౌడ్, కట్కూరి రాజు, భవాని, సంధ్యారాణి, అరుణ, కవిత, సుదీష్ణ, మిత్ర బృందం పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో పలువురి చేరిక

నల్లబెల్లి, జూన్ 8, (ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం కొండైలుపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్‌రెడ్డి, అనుముల హరీష్‌రెడ్డి, దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన బాబు, ప్రశాంత్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి పార్టీ సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండైలుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి సుధాకర్‌రెడ్డి, దస్తగిరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గుంపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, జూన్ 8, (ప్రభాతవార్త




బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు ఎస్‌కే.అహ్మద్, శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం దుగ్గొండి హైస్కూల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్య అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థులకు తరగతి గదిలో డిజిటల్ తరగతుల్లో ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, సరిత, శ్రీనివాస్, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, లింగమూర్తి, సతీష్, మానస తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ (స్లాటర్ హౌస్)
# పశువధశాల తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి గోవులను వధించకుండా తనిఖీ నిర్వహించారు పట్టణ మునిసిపాలిటీ వార్డ్ నెంబర్ 13 పరిధిలో కల స్లాటర్ హౌస్ పశువధ శాలను జగిత్యాల పట్టణ ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ మదన్ మోహన్ పశువులను వధించటానికి అనుమతి పత్రాలను అందజేశారు జంతువధశాల ప్రెజర్ వేషన్ గవర్నమెంట్ రూల్ 1980 ఎనిమల్ యాక్ట్ 1977 ద్వారా ధ్రువీకరణ అనుమతి పొందిన పశువులను కోస్తున్నారా లేదా అని పటిష్టమైన తనిఖీలు చేపట్టారు ఆవులను గోవధ చేయకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మునిసిపాలిటీ పర్యవేక్షణ అధికారి డాక్టర్ టి కిరణ్ రెడ్డి డాక్టర్ ఈ రాజకుమార్ డాక్టర్ ఎస్ రాకేష్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి పోలీస్ డిపార్ట్మెంట్ హోంగార్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## పూర్వ మహిళ కానిస్టేబుల్
# లావణ్యకు సన్మానం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కాపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్గా పనిచేసి విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించిన సూత్రపు లావణ్యను ఆదివారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు నుండి టీచరుగా ఎంపికైన లావణ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగంలో పని చేస్తూ టీచర్గా ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని మహిళా పోలీస్ కానిస్టేబుల్గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకంతో పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే బిజెపి ధ్యేయం

**బిజెపి పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్**

గోదావరిఖని,ప్రభాతవార్త:



ప్రజా శ్రేయస్సే బిజెపి ధ్యేయమని బిజెపి పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మొక్కులు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని,వికసిత్ భారత లక్ష్యం సాకార దిశగా, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతూ, ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యావత్ దేశం ప్రధానికి అభినందనలు తెలుపుతుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రపంచ దేశాలకు మన బలమేంటో చూపించి, ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేసి నూతన ఒరవడిని సృష్టించిందని అన్నారు. వివిధ కార్యక్రమాలతో మండలంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం గౌడ్, నరేష్, శంకరయ్య, తిరుపతి, కుమార్, సంతోష్, లక్ష్మణ్, వెంకటేష్, సంపత్, సంజీవ్, ప్రశాంత్, సాయి కుమార్, చిన్నన్న, తిరుపతి, కొమురయ్య, మోహన్, రాజు తదితరులున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను
## మర్యాదపూర్వకంగా కలిసిన బొంకురి శంకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను తెలంగాణ ఎన్జీవోల సంఘం, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాలువా కప్పి, పూలవకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి రజిత (30) ఆత్మహత్యకు యత్నించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. బొడ్డుపల్లి రజిత రవి కుమార్లకు గత 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారు ఇరువురు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తు జీవిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఈ నెల 6న కుటుంబ విషయంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో ఆమె క్షణికావేశంలో ఈ నెల 7న ఉదయం తన ఇంటిలో గడ్డి మందు తాగగా, అది గమనించిన మృతురాలి భర్త ఇతరుల సహాయంతో మొదటగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, మృతురాలు అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తండ్రి కొత్తకొండ పోశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు తెలిపారు.

## పేదింటి యువతి వివాహానికి
## ఆర్థిక సహాయం అందించిన బిల్డర్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల స్వరూప సమ్మయ్య ల పేదింటి ఏకైక కుమార్తె రోజా వివాహం ఆదివారం వీణవంక లో జరుగగా అదే గ్రామానికి చెందిన అతిథి బిల్డర్, కాంగ్రెస్ యువ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి పుట్టే మట్టెలు, భోజన వసతి, ఫంక్షన్ హాల్ కోసం ఆర్థిక సహాయం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామిడి వెంకట్ రెడ్డి, సతీష్ కుమార్, తోకల సంపత్ రెడ్డి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు
## భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

*ఖానాపురం, జూన్ 8, ప్రభాతవార్త*


ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. మండలంలోని మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, కొత్తూరు, రంగాపురం, మంగళవారిపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# మంథని వార్త

## యువజన నాయకునికి
# షోకాజ్ నోటీసులు

**◈పార్టీలో సభ్యత్వం ఉన్నట్టా ..ఊడినట్టా**

రామగిరి ప్రభాతవార్త:


RAMAGIRI MANDAL CONGRESS COM
To
విషయం: పార్టీ నిబంధనలు ఉల్లంఘించినందుకు షోకాజ్ నోటీసు.

ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఆమెతో ఫోన్లో మాట్లాడిన తీరు, అదేవిధంగా నియోజకవర్గ స్థాయి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అతని కుటుంబం పట్ల ఫోన్ సంభాషణలో అసభ్య పద జాలంతో దూషించిన వైఖరిని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న సదరు యువజన నాయకుని పై షోకాజు నోటీసులు జారీ చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పార్టీకి సంబంధించిన కొందరు వ్యక్తులపై యువజన నాయకుడు అసభ్య పదజాలంతో దూషించినందుకు,శాంతియుత రాజకీయ విలువలను కాపాడే క్రమంలో అధిష్టానం ఆదేశాల మేరకు అతనికి షోకాజు నోటీసులు పంపించడం జరిగిందని,త్వరలో కాంగ్రెస్ పార్టీలో అతని సభ్యత్వాన్ని రద్దు చేయడం అంశం పై సదరు నాయకుడు పూర్తి వివరణ మూడు రోజుల్లో ఇవ్వాల్సిందిగా ఆ ప్రకటన లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన మార్కు చూపిస్తున్నాడని, మచ్చలేని నాయకునిగా, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కూడా క్రమశిక్షణలో ఉండాలని,ఇతర పార్టీ లకు ఆదర్శంగా నిలవాలని, సభ్యత, సంస్కారం,విలువలతో కూడిన రాజకీయం చేయాలని,లేని ఎడల అధిష్టానం ఆదేశాల మేరకు నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వేటువడక తప్పదని, ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని ఈ సందర్భంగా రొడ్డ బాపన్న తెలిపారు.

## కోనరావుపేటలో
## ధాన్యం కొనుగోలు కేంద్రం ముగింపు

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో



నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రం విజయవంతంగా ఆదివారం ముగిసింది. కొనుగోలు కేంద్రంలో వచ్చిన రైతు ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేశామని సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి వెల్లడించారు. రైతుల నుంచి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని రికార్డు స్థాయిలో సేకరించామని ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి సింగిల్ విండో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- డాక్టర్ చిలుక చైతన్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్న తరుణంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిం చాలని సిరి పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చిలుక చైతన్య అన్నారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో



ఆదివారం సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య సుమారు 100 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ.. నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని సూచించారు.ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను బండలింగాపూర్ గ్రామస్థులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ రామనుజం,మాజీ సర్పంచ్ జంగా గంగస్వామి,మాజీ ఉప సర్పంచ్ జంగిటి రాజేందర్,విడిసి చైర్మన్ చెప్పాల రాజం,వెల్లుల్ల మాజీ సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి,అంగరి గంగాధర్, క్యాషియర్ బాస నరేందర్, నాయకులు పడకండి జనార్ధన్, అల్లే అంగరి శంకర్, సత్యానారాయణ,పడాల కిషన్, సోన్నాయిల శేఖర్,జంగిటి రమేష్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యం లో ప్రతిభ పురస్కారాలు

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులు ఆదివారం అంద జేశారు. ఈ సందర్భంగా 2024 -25 విద్యా సంవత్స రానికి గాను 10 వ తరగతి ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలి తాలు సాధించిన 36మంది విద్యార్థుల ను మెడల్ శాలువా మొమెంటో మరియు ప్రశంస పత్రాలు మరియు వేద పండితుల ద్వారా విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈకార్య క్రమంలో జగిత్యాల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ,పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, గౌరవ అధ్యక్షుడు కోట సుమన్ ,ప్రధాన కార్యదర్శి ఎలిమి రవి ,కోశాధికారి దొంతుల లక్షి ్మ నారాయణ సంయుక్త కార్య దర్శి కొత్త నవీన్, దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్,గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ ,యువజన సంఘం సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ కేదార్, చింత లవకుమార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్, జిల్లా నాయకులు చాడ చందు, సామ అమర్ ,కట్కం శంకర్, భాషెట్టి హరీష్,అవోప అధ్యక్షుడు బండారి శివ గంప శ్రీనివాస్ చిటిమెళ్ళి శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ను గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారిలో గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్, సరసాని తిరుపతి రెడ్డి, పురంశెట్టి వెంకటేశం, రెవెల్ల లింగయ్య ,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ ,తడగొండ విజయ్, చిర్ర దిలీప్ , బొమ్మెన కుమార్, రాపెల్లి గంగన్న,తాడూరి సత్యనారాయణ, చాడ సత్తయ్య,రంగు శ్రీను,నల్ల రాంరెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.లక్ష ్మణ్ కుమార్ కు మంత్రిగా అవకాశం రావటం ప్రమాణ స్వీకారం చేయటంతో మండల కేంద్రం తో పాటు మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంబరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంజపడుగు మాజి ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,నాయకులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## తెదేపా నాయకుడికి పరామర్శ

గొల్లపల్లి-ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మండలం ఇశ్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కంటేస్టెడ్ జెడ్పీటీసీ కందుకూరి తిరుపతి అనారోగ్యంతో బాధపడుతుండగా పార్టీ నాయకులు పరామర్శించారు.గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో గాయపడి కాలు విరుగగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గర్వాందుల రవి గౌడ్,బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరుగంటి భార్గవ రాం , రాష్ట్ర నాయకులు డా.బత్తుల ప్రదీప్,సాన స్వామి, నాయకులు,కొత్తూరి నరేష్ తదితరులు పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## మంత్రి అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

ఎండపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి అడ్లూరి నీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మద్దుల గోపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ గోళ్ళ తిరుపతి,రాంరెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మురళి మండల నాయకులు పాల్గొన్నారు..

## రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండల, పట్టణ,పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా అయ్యే బియ్యం సమ యానుసారంగా సద్విని యోగం చేసుకోవాలని మెటు పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ..చౌక ధరల దుకాణాల(రేషన్ షాప్)ద్వారా రేషన్ బియ్యం జూన్ 30వరకు పంపిణీ చేయబడునని, ప్రజలు సకాలంలో రేషన్ బియ్యం తీసుకోవాలని, ఈవిష యమై ప్రజలందరు సహకరించాలని కోరారు.

# రాజన్న కోడెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

◗జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◗తిప్పాపూర్ లోని గోశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

తిప్పాపూర్ లోని కోడెల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం తిప్పాపూర్ లోని గోశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలు స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం నాడు పంపిణీ చేస్తున్నామని, కోడెల పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోడెల పంపిణి చేసే రైతులకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరించాలని, రైతుల దగ్గరి నుంచి డిక్లరేషన్ తీసుకున్న తర్వాత మాత్రమే వాటిని పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గోశాలలో అనారోగ్యంగా ఉన్న కోడెల ఆరోగ్య స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కోడెల కు పశువైద్య అధికారులు చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలుసుకున్నారు. గోశాల పరిసరాలను శుభ్రం చేసి, గడ్డిని తొలగించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పశు వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలింపు

◆పర్మిషన్ గోరంత పట్టుకుపోయేది కొండంత

◆ఓవర్ లోడ్‌తో రహదారులు గుంతల మయం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:







ఇటుక బట్టీలకు అవసరమయ్యే నల్ల మట్టి కోసం ప్రతి సంవత్సరం మండలంలో లభ్యమయ్యే ఏరియాను ఎంచు కోవడం బట్టి యాజమాన్యానికి తీసుకో వెళ్లడం ఎలాగో వారికి తెలుసు. గత ఏడాది పాలకులు వారి ఆధ్వర్యంలో పర్మిషన్ పేరిట పెద్ద ఎత్తున అక్రమంగా చెరువుల నుండి మట్టిని తరలించ డం జరిగింది. ఈ సంవత్సరం వేసవికాలం మొదలుకొని ఇదే ప్రాంతంలో మండలంలోని పందిళ్ళ పరిసర ప్రాంతంలో చెరువును ఎంపిక చేసుకొ నీ యహే చ్ఛగా పెద్ద ఎత్తున ఇతిక బట్టి యజమానులు ప్రభుత్వం ఇచ్చిన పర్మిషన్ మాటున మట్టిని పట్టుకుపోతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడంలేదని వారి సమన్వయంతోటే ప్రభుత్వం పర్మిషన్ అనే బోర్డులతో రోజు రోజుకు వేలాది గా లారీలతో తరలిస్తున్న మట్టిని పెద్దపల్లి పక్కనే ఉండే ఇటుక బట్టీలకు తీసుకువెళ్లడాన్ని ఆ ఊరు ప్రజలు అడ్డు తగిలిన వారి ఇండ్లలోకి దుమ్ము ధూళి చేరి అనారోగ్యాల బారిన పడిన ఏ పాలకునికి అయినా ఈ కన్నీటిగాతను చెప్పిన ఎవరు పట్టించుకోకపోవడంతో ఏమి చేయాలో తోచక దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గ్రామంలోని పలు సంఘాలకు చెందిన పెద్దమ నుషుల మాజీ ప్రజాప్రతినిధులు సంఘాల నాయకులు ఇప్పటి పాలకుల సూచనలతో పెద్ద ఎత్తున మట్టిని తరలించడం జరుగుతున్నది. ఈ బాధలు అధికా రులకు చెప్పుదామని వెళ్లే స్థితిలోలేక మానసిక ఆందోళ నకు గురవుతున్నారు. మండలంలోని పందిళ్లలో సుమారు నెల రోజుల నుండి గత వారంలారీలు తీసుకువెళ్లే రహదారులు చెదిరిపోయి దుమ్ము ధూళితో ప్రజల ఇండ్లలోకి చేరి నానా ఇబ్బందులు పడు తున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు కాకుండా ఎక్కువ మొత్తంలో హై లోడ్ తో వెళ్లడమే కాకుండా పెద్ద ఎత్తున గుంతలు చెరువులలో చేయడంతో ప్రభుత్వం సూచనల ను తుంగలో తొక్కుతున్న తీరును ప్రభుత్వ అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో తీవ్ర విమర్శ నాలను ఎదుర్కోవాల్సి వస్తున్నదని ప్రతిపక్షాల నుండి విమర్శలు ఎక్కువ అవుతున్నాయి. గతంలో ఇదే యధా విధిగా కొనసాగినమట్టి తరలింపు చేపడితే అప్పటి ప్రభు త్వం లో ప్రతిపక్షంగా ఉన్న వాళ్ళందరూ ప్రభుత్వానికి అధికారులకు కొమ్ము కాస్తున్నట్లుగా విమర్శలను చేసి ఆ దందాపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన సంగతి అందరికీ విధితమే. పందిళ్ళ చెరువు నుండి నుండి బయలుదేరే పెద్ద లారీలు పెద్దపల్లి వరకు వెళ్లడం మూలంగా విపరీ తమైన దుమ్ము చెలరేగడంతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు వివిధ రకాల రోగాలకు గురవు తున్నారు. కనీసం రోడ్డు నుండి దుమ్మురానీయకుండా నీటిని చల్లించడం తప్పనిసరిగా చేయాల్సి న పని దీనిని సంబంధిత మండల పాలకులు గాని అధికారులు గాని పట్టించుకునే స్థితిలో లేక మనోవేదనకు గురి చేస్తున్నట్లు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఈ మట్టి తరలింపు దందాపై ఉన్నతాధికారులు సంబంధిత శాఖ, పాలకులు పట్టించుకోని ప్రజలను కాపాడాలని ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పలు సంఘాల నాయకులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసి

# శుభాకాంక్షలు తెలిపిన ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రాజ్‌భవన్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సాయంత్రం ఆయన నివాసంలో, హుజురాబాద్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మణ్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీపై మక్కు వతో, పార్టీపై మమకారం పెంచుకుని 1982లోనే గోదావరిఖని జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేసి, విద్యార్థుల హక్కుల సాధనకై పోరాటాలు చేసి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అప్పటి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఆయన పార్టీకోసం జెండాలు మోసి, పార్టీని నమ్ముకుని ఉన్నందుకు అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం 1999లో మేడారం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. ధర్మారం మండలం జెడ్పిటిసిగా 2009 నుండి 2018వరకు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసారు. తాను పనిచేసే కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి, పార్టీ కోసం నాటి నుండి నేటి వరకు కష్టపడి పనిచేసిన అడ్లూరి లక్ష్మణ్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయన అంకితభావాన్ని గుర్తించి 2023లో ధర్మపురి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గెలిచాడని, ఆయన చేసిన ప్రజాసేవ అంకితభావానికి కాంగ్రెస్ పార్టీ ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో విజయ్‌కుమార్‌కు క్యాబినేట్ మంత్రిగా అవకాశం కల్పించడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేంద్ర పెద్దలు అడ్లూరికి సమన్యాయం చేసిందని ఒడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేసారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు ఎన్నటికైన పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, దానిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రుజువుచేసిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికి ఒడిత ప్రణవ్ ధన్యావాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా విధులు నిర్వర్తించి, అన్ని ప్రాంతాలకు అభివృద్ధి పనులలో అప్పుడు సమన్యాయం చేసారని, ఇప్పుడు హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పెద్ద మనస్సుతో హుజురాబాద్ ప్రాంతానికి తన వంతుగా సంపూర్ణ సహకారం అందిస్తారని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

◈ పుల్లూరి స్వప్న సదానందం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎనమిది ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామానికి చెందిన కోల వెంకటేష్, కోల రవి కాంత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కుమార్, మాజీ ఉప సర్పంచ్ కటకం ప్రదీప్, శ్రీపతి రాములు, బాసాని సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ**

వేములవాడ, ప్రభాతవార్త.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి, దాన్ని తుంగలో తొక్కారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజక వర్గంలోని పేద వారికి సొంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పేదలకు అపన్న హస్తం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రుద్రంగి వచ్చినప్పుడు అదనంగా 1750 ఇళ్లు మంజూరు చేశారని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు. వచ్చే దసరా, దీపావళిని మీ సొంత ఇంటిలో జరుపుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని అన్నారు. రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు.

